ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.01.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రాధాన్యతగా ఎంచుకుందని ప్రధానమంత్రి నరేంద్రమోది చెప్పారు. ఢిల్లీలో 12,200 కోట్ల రూపాయలు విలువ చేసే వివిధ ప్రాజెక్టులకు ఆయన శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.
2. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం గత పదేళ్ళు అభివృద్ధి కోసం కాక, కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ పడడంపై దృష్టి కేంద్రీకరించిందని ప్రధానమంత్రి ఆరోపించారు.
3. మహా కుంభమేళాకి హాజరయ్యే ప్రయాణీకుల సౌకర్యార్థం రైల్వే శాఖ 13 వేల రైళ్ళు నడుపుతుంది.
4. గుజరాత్ లోని పోర్ బందర్ లో భారత తీర ప్రాంత రక్షక దళానికి చెందిన హెలికాప్టర్ కూలిపోయిన దుర్ఘటనలో ముగ్గురు మరణించారు.
5. సిడ్నీలో జరిగిన చివరి టెస్ట్ మ్యాచ్ లో భారత్ ని ఓడించి ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు బోర్డర్ గావస్కర్ ట్రోఫీ గెలుచుకుంది.

--------

REV EVE. PM-DELHI PROJECTS: గత దశాబ్ద కాలంగా ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రాధాన్యతగా ఎంచుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. పదేళ్ల క్రితం మౌలిక సదుపాయాల రంగానికి రెండు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించగా ప్రస్తుతం దానిని 11 లక్షల కోట్ల రూపాయలకు పెంచాలని ఆయన చెప్పారు. ఢిల్లీలో 12,200 కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ఈరోజు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఢిల్లీలో ప్రాంతీయ కనెక్టివిటీ పెంచి ప్రయాణంలో సౌకర్యం పెంచే నిమిత్తం ఈ ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఆధునిక కనెక్టివిటీ పైన, ముఖ్యంగా నగరాల్లో రవాణా వ్యవస్థలు ఒక నగరానికి మరో నగరానికి మధ్య అనుసంధానం పైన ప్రత్యేకంగా దృష్టి సారించామని మోడీ అన్నారు. ఢిల్లీ నుంచి వివిధ నగ రాలకు ఎక్స్ప్రెస్ వేల నిర్మాణం జరుగుతుందని

పారిశ్రామిక కారిడార్లలో కూడా ఢిల్లీ భాగమవుతుందని ఆయన చెప్పారు. జాతీయ రాజధాని ప్రాంతంలో భారీగా మల్టీ మోడల్ లాజిస్టిక్స్ కేంద్రాన్ని అభివృద్ధి పరుస్తున్నామని, రెండు సరుకు రవాణా కారిడార్లు కూడా ఢిల్లీ దేశ రాజధాని ప్రాంతానికి చేరుకుంటాయని ఆయన చెప్పారు. నిరుపేదలు మధ్యతరగతి వారితో సహా ప్రతి ఒక్కరికి నాణ్యమైన గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని ప్రధానమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఢిల్లీ దేశ రాజధాని ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం అనేక కొత్త పథకాలను మంజూరు చేసిందని మనదేశంలో పట్టణ రవాణా వ్యవస్థ మరింత విస్తరణ జరిగిందని ఆయన చెప్పారు. నమో భారత్ ప్రాజెక్టు పూర్తయితే ఢిల్లీ మార్గంలో వాహనాల రాకపోకల్లో చెప్పుకోదగ్గ మార్పు వస్తుందని ఆయన చెప్పారు. భారత్లో మెట్రో నెట్వర్క్ ప్రస్తుతం 1000 కిలోమీటర్లకు చేరుకుందని గత పది ఏళ్లలో భారత్ మెట్రో నెట్వర్క్ విషయంలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశంగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి చెప్పారు. కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్లాల్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేన ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని రోహిణిలో కేంద్ర ఆయుర్వేద పరిశోధనా సంస్థ నూతన అత్యాధునిక భవనానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు 185 కోట్ల రూపాయలతో ఈ క్యాంపస్ ను నిర్మించనున్నారు.

EVE. PM-RALLY: ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం గత దశాబ్ద కాలాన్ని కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ పడడం పైన వెచ్చించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆరోపించారు. ఢిల్లీ నగర ప్రజలు భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇచ్చి దేశ రాజధానిని భవిష్య నగరంగా మార్చేందుకు అవకాశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు రోహిణిలోని జపనీస్ పార్క్ లో ఎన్నికల సభలో మాట్లాడుతూ ప్రధానమంత్రి రానున్న పాతిక సంవత్సరాలు ఢిల్లీ అభివృద్ధికి కీలకమని అన్నారు ఢిల్లీని వికసిత్ భారత్ కి రాజధానిగా అభివృద్ధి పరచడం పైన దృష్టి సారిస్తున్నామని ఆయన చెప్పారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గత ఏడాది ఢిల్లీ ప్రజల భద్రత ఆరోగ్య సంరక్షణ అభివృద్ధి కోసం 75 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించిందని మోడీ చెప్పారు. భారత సుసంపన్న వారసత్వాన్ని ప్రతిబింబించే రాజధానిగా ఢిల్లీని పరివర్తనం చేయాలన్నది తమ లక్ష్యమని అంతర్జాతీయ సమాజానికి ఇది ఒక భౌగోళిక నగరాలకు అనుగుణంగా ఉండే కేంద్రంగా మలచాలని కూడా తమ భావిస్తున్నామని ఆయన చెప్పారు. కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

KHUMBMELA : 2025 మహాకుంభమేళా సందర్భంగా భారత రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం 13వేల రైళ్లు నడపనుంది. వీటిల్లో పదివేల రైళ్లు రెగ్యులర్ సేవలు కాగా మూడువల ప్రత్యేక రైళ్లు కూడా నడపనున్నారు కుంభమేళాకి రెండు మూడు రోజులు ముందు, తర్వాత మొత్తం 50 రోజులకు పైగా ఈ రైలు సేవలు అందుబాటులో ఉంటాయని రైల్వే శాఖ తెలియజేసింది. ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగరాజ్లో ఈనెల 13వ తేదీన ప్రారంభం కానున్న మహాకుంభమేళాకు దాదాపు 40 కోట్ల మంది హాజరవుతారని భావిస్తున్నారు. రద్దీ నిర్వహణ ప్రధానమైన సవాలుగా పరిణమిస్తుందని అంచనా వేసి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అనేక ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది.

<><><>

HMP VIRUS : చైనాలో గత కొద్ది వారాల్లో హెచ్ ఎం పి వైరస్ వ్యాప్తిని జాగ్రత్తగా గమనిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియజేసింది. భారత వైద్య పరిశోధన సమితి హెచ్ఎంపీ వైరస్ ను పరీక్షించే లేబరేటరీల సంఖ్యను పెంచుతుందని ఒక ఏడాది పాటు పూర్తిగా ఈ వైరస్ ను గురించిన సరళిని జాగ్రత్తగా గమనిస్తామని మంత్రిత్వ శాఖ తెలియజేసింది. న్యూఢిల్లీలో ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ అధ్యక్షతన సంయుక్త పర్యవేక్షణ బృందం సమావేశాన్ని మంత్రిత్వ శాఖ ఈరోజు ఏర్పాటు చేసింది. ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రజలు సాధారణ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.

<><><>

CHATTISGHAR : చత్తీస్గఢ్ లో ఈరోజు భద్రత దళాలతో జరిగిన ఎన్కౌంటర్లో కనీసం నలుగురు మావోయిస్టులు మరణించారు. భద్రతా ఉద్యోగి ఒకరు అమరుడైనట్లు తెలుస్తోంది. మృతులైన మావోయిస్టుల దేహాలను భద్రత దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటన స్థలం నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలు మందు గుండు సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నారు. కడపటి వార్తలు అందేసరికి ఆ ప్రాంతంలో గాలింపు ఎదురు కాల్పులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

ICG HELICOPTER CRASH: గుజరాత్ లోని పోరు బందర్ ఏర్పోర్ట్ రన్వే పై ఈరోజు భారత తీర ప్రాంత రక్షక దళాడానికి చెందిన హెలికాప్టర్ కూలిపోయిన దుర్ఘటనలో కోస్ట్గార్డ్ సిబ్బంది ముగ్గురు మరణించారు. ఈ హెలికాప్టర్ శిక్షణలో ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో హెలికాప్టర్లో

ఇద్దరు పైలట్లు ఒక ఎయిర్ క్రూ డైవర్ ఉన్నారు. సిబ్బందిని వెంటనే పోర్బందర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు. ఈ ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు సంఘం విచారిస్తుందని భారత కోస్ట్ గార్డ్ తెలియజేసింది.

REV BIHAR NIA ARREST: బీహార్ లోని పాట్నాలో ఫుల్వారీ షరీఫ్ ఉగ్రవాద మాడ్యూల్ కేస్ కి సంబంధించిన కీలక నిందితుని జాతీయ దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. మహమ్మద్ సజ్జాద్ ఆలంను ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని దుబాయ్ నుంచి ఢిల్లీ చేరుకున్న వెంటనే నిందితుడిని అరెస్ట్ చేసామని ఎన్ఐఏ తెలియజేసింది.

ADVISOR: అమెరికా జాతీయ భద్రత సలహాదారు జెక్ సల్లివన్ మనదేశంలో రెండు రోజులపాటు పర్యటించేందుకు ఈరోజు న్యూఢిల్లీ చేరుకుంటారు. మన జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ తో ఆయన చర్చలు జరుపుతారు. అంతరిక్షం రక్షణ వ్యూహాత్మక సాంకేతిక పరిజ్ఞాన సహకారం మొదలైన రంగాల్లో వివిధ అంశాలపై ఇద్దరు నాయకులు చర్చలు జరుపుతారు.  హిందూ మహాసముద్రం పసిఫిక్ ప్రాంతంలో భద్రత ప్రాధాన్యతల గురించి కూడా వారు చర్చిస్తారు.

IMD : జమ్మూ కాశ్మీర్ లడాఖ్  హిమాచల్ ప్రదేశ్ లో ఈరోజు వర్షపాతం మంచుపటం ఉంటాయని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. పంజాబ్ , హర్యానా, చండీగఢ్, ఉత్తరప్రదేశ్లోని వాయువ్య ప్రాంతాల్లో రానున్న రోజుల్లో వర్షం ఉరుములతో కూడిన జల్లుల పడవచ్చునని కూడా వాతావరణ శాఖ తెలియచేసింది. ఉత్తరాఖండ్లో అనేక జిల్లాల్లో వాతావరణం ఈరోజు పొడిగా ఉన్నట్లు ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు. రానున్న 36 గంటల్లో రాష్ట్రంలో ఎత్తైన ప్రాంతాల్లో వర్షం మంచు కురిసే అవకాశం ఉన్నందువల్ల జిల్లా యంత్రాంగాలను అప్రమత్తంగా ఉండవలసిందిగా హెచ్చరించారు. ఉత్తర కాశి ఇతర జిల్లాల్లో వర్షాలు పడవచ్చని తెహరి, పౌరి, డెహ్రాడూన్, హరిద్వార్ జిల్లాల్లో పిడుగుపాటు అవకాశం కూడా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**Test Cricket** : sydney క్రికెట్ టెస్ట్ లో ఆస్ట్రేలియా భారత్ ను ఆరు వికెట్ల తేడాతో ఓడించి బోర్డర్ గావస్కర్ ట్రోఫీని 3-1 తేడాతో గెలుచుకుంది ఈవేళ ఆట మూడో రోజున ఆస్ట్రేలియా 162 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించి మ్యాచ్లో విజయం సాధించింది.

**ICG HELICOPTER CRASH**: Three crew members of an Indian Coast Guard helicopter were killed at Porbandar Airport Runway today. The ICG helicopter, which met with a mishap at Porbandar Airport Runway, was on a routine training sortie. It had two Pilots and one Air Crew Diver at the time of incident. The crew were immediately shifted to Government Hospital Porbandar, where they were declared brought dead. Indian Coast Guard said in a statement that the reasons leading to the incident are being investigated by a Board of Inquiry. The mortal remains of the crew will be cremated as per service traditions and honour. ICG saluted the three brave souls who laid down their lives in the line of service to the nation.

**REV EVE. PM-DELHI PROJECTS**: Prime Minister Narendra Modi today inaugurated and laid the foundation stone of multiple development projects worth over 12 thousand 200 crore rupees in Delhi. The key focus of projects is to enhance regional connectivity and ensure ease of travel. The Prime Minister also undertook a ride in Namo Bharat Train from Sahibabad RRTS Station to New Ashok Nagar RRTS Station. Speaking on the occasion, Mr Modi said, Delhi-National Capital Region has received a significant gift from the Government of India and added that India's urban mobility has expanded further. He recalled his earlier ride during the day from Sahibabad to New Ashok Nagar on the Namo Bharat train, which showcases the future of public transport in developed Indian cities. The Prime Minister emphasized that once the Namo Bharat project is completed, there will be a significant change in traffic on the Delhi-Meerut route. He highlighted that India's metro network has now reached one thousand kilometers and lauded it as a remarkable achievement. Mr Modi noted that in 2014, when the country gave his Government the opportunity, India was not even in the top ten globally in terms of metro connectivity and however, over the past ten years, India has become the third-largest country in the world in terms of metro network. He emphasized that during the current tenure of their government, India will have the second-largest metro network in the world. Mr Modi added that the Rithala-Narela-Kundli corridor will be one of the largest sections of the Delhi Metro network, strengthening connectivity between key industrial centers in Delhi and Haryana, and making commuting easier for people. The Prime Minister said, over the past decade, the government's primary focus has been on infrastructure development. He noted that ten years ago, the budget for infrastructure was around two lakh crore rupees, which has now increased to over 11 lakh crore rupees. He added that emphasis has been on modern connectivity, particularly within cities and connecting one city to another. The Prime Minister mentioned that expressways are now emerging from Delhi to various cities and Delhi is being connected to industrial corridors. He remarked that in the NCR, a large multi-modal logistics hub is being developed, and two freight corridors are converging in Delhi-NCR. Mr Modi said, modern infrastructure is helping to ensure a dignified and quality life for everyone, including the poor and the middle class. Union Housing and Urban Affairs Minister Manohar Lal, Lieutenant Governor of Delhi, Vinay Kumar Saxena, Chief Minister of Delhi Atishi were present among other

dignitaries at the event. **Prime Minister also laid the foundation stone for the new state-of-the-art building for the Central Ayurveda Research Institute (CARI) at Rohini, New Delhi, to be constructed at the cost of around 185 crore rupees. The campus will provide state of art healthcare and medicine infrastructure.**

**EVE. PM-RALLY**: Prime Minister Narendra Modi today accused the AAP ruled Delhi government of wasting a decade fighting with the Centre. He urged the people of city to give the BJP an opportunity to turn the national capital into a city of the future. Addressing a rally at Japanese Park in Rohini, Mr Modi said, the next 25 years is crucial for development of Delhi. He said, these 25 years will see the country to become a developed nation. The Prime Minister emphasized for developing Delhi as the national capital of Viksit Bharat. He said, last year, the BJP government at the center allocated more than 75 thousand crore rupees for the security, healthcare, and developmental initiatives in Delhi. Mr Modi said, the aim is to transform Delhi into a capital that reflects India's rich heritage while also serving as a hub for the international community in line with the global order. He said, Delhi needs a model of urban development that sets an example for the rest of the world. Mr Modi said, this can only be achieved if the BJP is given the opportunity to govern both the state and the center. Mr Modi said, the kind of state government Delhi has seen in the last 10 years is no less than a disaster as they lack vision. He said. today people of Delhi have realized this very well and they have decided to change it. The Prime Minister said, now Delhi wants a wave of development and people of national capital have faith in BJP as it is a party that brings good governance, works with a spirit of service and fulfil dreams.

**REV BIHAR NIA ARREST**: The National Investigation Agency (NIA) has arrested a key accused in the Phulwari Sharif PFI terror funding module case **registered in Patna, Bihar**. The agency made the arrest of Mohammed Sajjad Alam yesterday from the Indira Gandhi International (IGI) airport on arrival of accused from Dubai, United Arab Emirates.

**UTTARAKHAND-WEATHER**: In Uttarakhand, the weather is clear in most districts of the state today. Our correspondent reported that there is a possibility of rain and snowfall in the high altitude areas of the state including Uttarkashi for the next 36 hours. ***In view of the warning issued by the Meteorological Department, all the district administrations have been instructed to remain on alert mode for the next 36 hours in view of the possibility of snowfall in Uttarkashi and high altitude areas of the state. The department has also mentioned the possibility of lightning at some places in Tehri, Pauri, Dehradun and Haridwar districts for tomorrow. At the same time, dense fog may prevail in Haridwar and Udham Singh Nagar today. Also, in view of the possibility of avalanches in high altitude areas, tourists have been advised to stay at safe***

***places.***

Indian Railways will operate 13,000 trains during Maha Kumbh Mela 2025 to cater to the massive influx of pilgrims. These include 10,000 regular trains and 3,000 special trains. These trains will be run over 50 days, including 2-3 additional days before and after the event. Maha Kumbh Mela in Prayagraj is expected to draw a massive crowd of around 40 crore people, posing a significant challenge for crowd management.
Union Health Ministry said it is keeping a close watch over the spread of HMP virus in China during the past few weeks. The Ministry said the number of laboratories testing for HMPV will be enhanced by ICMR, and assured it will monitor trends of HMPV for the entire year. Over the recent development, the Ministry convened a Joint Monitoring Group meeting under the Chairmanship of the Director General of Health Services in New Delhi. Dr Atul Goel, Director-General of Health Services, reassured the public that there is nothing to be alarmed about the present situation, urging people to take general precautions.

**<><><>**

In Chhattisgarh, atleast four Maoists were killed in an encounter with security forces today. A security personnel also became martyred in the encounter. The security forces have recovered the bodies of the killed Maoists. A large number of arms and ammunition, including AK 47 and Self loading rifle, were also recovered from the spot. Exchange of fire and search operation is still going on in the area.

US National Security Advisor Jake Sullivan will arrive in New Delhi today on a two-day visit to India to hold talks with National Security Advisor Ajit Doval. The two leaders are expected to discuss a wide range of issues including space, defense, and strategic technology cooperation to shared security priorities in the Indo-Pacific and beyond.

**<><><>**

The India Meteorological Department (IMD) has forecast light to moderate rainfall and snowfall over Jammu-Kashmir, Ladakh, and Himachal Pradesh today. It has also predicted isolated rainfall accompanied with thunderstorms over Punjab, Haryana, Chandigarh, and northwest Uttar Pradesh in the coming two days.

**<><><>**

In Test Cricket, Australia defeated India by six wickets in the fifth and final Test match in Sydney, and clinched the Border-Gavaskar Trophy, 3-1. Australia successfully chased down the target of 162 runs on Day 3 today. Travis Head with 34 runs and the debutant, Beau Webster with 39 runs remained unbeaten.